జి. వి. రెడ్డి & కో రిజిస్టర్డ్
గోపాలపురం
బాల్మ్ మహాపాద
అద్భుతచికిత్స
క్యాటలాగులవా... దుచితం

16-2-57 శనివారం

Estd 1925 RegH45

# గోలకొండపత్రిక

100623

సంపుటం 11 సంచిక 39 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ. పేజీలు 4 విడిపత్రిక అణా

కాచిగూడ స్టేషన్ రోడ్డులో గల యిల్లు వేలం

కాచిగూడ స్టేషన్ రోడ్డులో ప్రభాత్ టాకీసుకద్ద శ్రీ మారుతీరావుబోసి అడ్వకేటు యింటి వెనుక సి-3-ఎ-7-60 నంబరుగల అన్ని సౌకర్యాలూగల పెద్ద యిల్లు ఫిబ్రవరి 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గం టలకు వేలం చేయబడును

షంషీ అండ్ కో, శంకర్ బాగ్

# నేటిపరిస్థితులలో దేశైక్యత అతి ముఖ్యమని గమనించండి

## ముస్లింలంతా కాంగ్రెస్‌కే ఓటుచేయాలని విజ్ఞప్తి

### కాశ్మీర్ అభివృద్ధికి కాంగ్రెస్ కృషిచేసింది కాని ముస్లింలీగ్ ఏమీచేయలేదు

### మరిపాకిస్తాన్‌కు దానిపై ఏమి హక్కున్నది? -సాదతలీఖాన్

(స్వకీయ విలేఖరి)

వరంగల్, ఫిబ్రవరి 15

వరంగల్లునుండి లోకసభకు పోటీ చేయుచున్న ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పాకిస్థానుకు కాశ్మీర్ భూభాగంపైన ఏవిధమైన హక్కు లేదంటూ ఇలా అన్నారు: "పాకిస్థాన్ న్యాయబద్ధంగా గాని, నైతికంగా గాని, మరేవిధంగా గాని, కాశ్మీరు తమదనటం పట్ట విరుద్ధం. అదీగాక వారికి హక్కుకూడాలేదు. న్యాయంగా, చట్టప్రకారం కాశ్మీరు భారతదేశంలో భాగము. భారత జాతీయ కాంగ్రెస్ కాశ్మీరుకు చేసిన సేవ చాలా అమోఘమైనది. 25 సం వత్సరముల కెనుక జరగ పోయినట్లో కాశ్మీరు మనదేనని ఋజువు కాగ దు. కాశ్మీరుయొక్క నాయకులు షేక్ అబ్దుల్లాతో సహా ప్రతి పౌరు డు భారత ప్రభుత్వం యొక్క సహాయ సంపత్తిని అడిగినారు. భారత ప్రభుత్వం ఇచ్చింది. ప్రధాని నెహ్రూను కూడా ఒకసారి పాకిస్థాన్ రాజప్రభుత్వం అరెస్టు చేసిన సంగతి అందరికీ తెలిసినదే. మరియు అవిభక్త భారత దేశం పదుయంలో పాకిస్థానీ ముస్లిం లీగు ఎన్నడైనా అక్కడివారికి సహాయం చేసిన పాపాన పోలేదు. కాని కాలా ఆశ్చర్యకర విషయ మేమంటే ఇప్పుడు కాశ్మీరు వారికనటం" కాలా విచిత్రమైన అంశం.

శ్రీ సాదత్ అలీఖాన్ యింకా ఇలాఅన్నారు: "ఆజాద్ కాశ్మీరులో ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా యున్నది. వారికి కనీస హక్కులు కూడా లేవు."

ఈ పరిస్థితులలో ఒక దేశ ప్రజాభిప్రాయ నిర్ధారణ జరుగవలెనన్న అది ముందు ఆజాద్ కాశ్మీర్‌లో జరగాలని ఆయన అన్నారు.

శ్రీఖాన్, కృష్ణమేనన్ గారు భారత జాతికి చేసిన సేవను గురించి ప్రశంసించారు కూడా.

చివరలో భారతదేశంలో మన్న ముస్లింలకు ఒక విజ్ఞప్తి చేస్తూ భారత ప్రభుత్వంను సమర్థించి నాయకత్వమును బలపరచవలసిందనీ, కాంగ్రెసుకే ఓటు చేయవలసిందనీ ఆయన కోరారు.

## కాశ్మీరుపై పాకిస్థాన్ అసత్య ప్రచారం

వాషింగ్టన్ పోస్టు పత్రిక తప్పుపట్టుట

వాషింగ్టన్, ఫిబ్రవరి 15.

"వాషింగ్టన్ పోస్టు" పత్రిక తొమ్మిది సంవత్సరాల నాటి ఒక ఫోటోను ప్రకటించి, ఈనాటి పరిస్థితులకు అది ప్రతి బింబమని తప్పుగా అర్థం చేసుకొనుటకు అవకాశ మను పాఠకులకు హెచ్చరించింది.

ఆ సంఘటనను గురించి "వాషింగ్టన్ పోస్టు" పత్రిక యిలాగ్రాసింది: ఆ ఫోటోను గురించి విచారణ జరుపగా "గ్రామ 1947 వ సంవత్సరం నాటి దని; భారతదేశ విభజనసమయంలో జమ్మూ మార్గాన్ని సందర్భంలో ఆ ఫోటో తీయబడినదని తేలింది.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయంలోని పబ్లిక్ రిలేషన్సు అధికారి శ్రీ కె. బి. మాండల్ ఈ పొరపాటును దృష్టికి తెచ్చారు.

వాషింగ్టన్ పోస్టు సంపాదకునికి శ్రీ మాండల్ యీ క్రింది లేఖ వ్రాశారు: "వాషింగ్టన్ పోస్టు" పత్రిక జనవరి 31 వ తేదీ సంచికలో ప్రకటించబడిన ఒక ఫోటో క్రింద 'శరణార్థులు కాశ్మీర్‌నుంచి పారిపోతున్న దృశ్యం' అనే శీర్షిక యివ్వబడింది- యాదృచ్ఛికము పొరపాటు చేసిన ఆ ఫోటో యొక్క పూర్తి శీర్షిక యిది. "1947 లో భారత పాకిస్థాన్‌లకు పోరాటం జరిగిన సందర్భంలో హిందూలయాలలోని 82,000 చదరపు మైళ్లకు సౌభాగ్యంగల రాష్ట్రం భారతదేశంలో విలీనంగానికి లాడి కాశ్మీరీలు మాతృ భూమిని వదలి పాకిస్థాన్‌కు వెళుతున్నారు"-

కాశ్మీరులోని సంఘటనలను వివరించే ఫోటో ఒకే రోజున అమెరికాకు పంపడానికి సౌకర్యాలు లేకపోవడం మూలం ఈ ఫోటో విషయమై సందేహం ఏర్పడింది. నిన్నటిరోజున వేలాది కాశ్మీరీలు పాకిస్థాన్‌కు పారిపోతున్నారన్న వార్తలో సత్యమైనా సత్యమున్నదా అనే విషయాన్ని గురించి గట్టి విచారణ జరుపగా ఆ ఆరోపణ నిరాధారమైనదని స్పష్టపడింది- 1949 లో యుద్ధ విరమణ గీత ఏర్పాటు చేయబడినప్పటి నుంచి పాలుగున్నర లక్షల మంది కాశ్మీరీ ముస్లింలు భారతదేశానికి తరలి వెళ్ళారు-

పూర్వపు బ్రిటిషు సామ్రాజ్యంలోని భారతదేశం, భారత, పాకిస్థాన్‌లుగా విభజించబడిన తర్వాత జరిగిన దారుణ సంఘటనల సందర్భంలో భారీ ఎత్తున ప్రజలు ఒక దేశం నుంచి మరొక దేశానికి పారిపోయినప్పటి ఫోటో యిది- న్యాయమైన, నిష్పక్షపాతమైన వార్తలను ప్రచురించిన "వాషింగ్టన్ పోస్టు" పత్రిక యింకటి అసత్య వార్తను ప్రకటించినందుకు విచారిస్తున్నామూ

## ప్రధాని నెహ్రూ ఎన్నికలప్రచారం

### 22 న విజయవాడ, వరంగల్, హైదరాబాద్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రానున్న 12 రోజులకు ప్రధాని నెహ్రూ పర్యటన కార్యక్రమాన్ని నేడు పి- టి- ని సి- ప్రకటించినది.

పాట్నా, ఒరిస్సా, యు-పి- లలో పర్యటించి రేపు ఢిల్లీకి తిరిగి వచ్చే శ్రీ నెహ్రూ ఫిబ్రవరి 18 న రాజస్థాన్‌కు బయలుదేరి వెళ్లుతారు. ఆ మరునాడు విమానంలో ఢిల్లీ చేరుకొంటారు. రాజస్థానలో ఒక రోజు ఉండి ఫిబ్రవరి 20 న ఆయన యు పి, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మధ్యప్రదేశ్, బొంబాయి రాష్ట్రాలలో పార్లమెంటు సభ్యుల నిమిత్తం బయలుదేరి వెళుతారు- ఆయన పర్యటన కార్యక్రమమిది:

ఫిబ్రవరి 21 అలహాబాద్, అకోల, నాగపూర్.

ఫిబ్రవరి 22 విజయవాడ, వరంగల్, హైదరాబాద్.

ఫిబ్రవరి 23- మైసూరు, బెంగుళూరు.

ఫిబ్రవరి24- కొట్టాయం, ఎర్నాకులం, త్రిచూర్.

ఫిబ్రవరి 25- కాలికట్, తెలిచేరి, కన్నూర్, మంగుళూరు.

ఫిబ్రవరి26- రాయపూర్, జబల్‌పూర్.

ఫిబ్రవరి 27- ఢిల్లీకి తిరిగి రాక.

## 'వచ్చే ఎన్నికల ఫలితాలకై ప్రపంచం ఎదురు చూస్తున్నది'

### దారిద్ర్య, నిరుద్యోగాలపై సమరాన్ని సాగించవలసి ఉందని ప్రధాని వివరణ

నవసారీ, ఫిబ్రవరి 15

"వచ్చే ఎన్నికలలో భారతప్రజల తీర్పు ఎలా ఉంటుందోనని ప్రపంచ ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. నేడు దేశానికి అతి ముఖ్యమైనది ఐక్యత, దానిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికలలో మీతీర్పు యివ్వండి" అని భారతప్రజలకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

ప్రధాని నెహ్రూ ఎన్నికల ప్రచారం నిమిత్తం నవసారీ జిల్లాకు రాగానే నవసారీ చరిత్రలో ఎన్నడూ కనివిని ఉండనంత మంది ప్రజలు వచ్చి నెహ్రూ దర్శనం చేసుకొన్నారు. పట్టణ జనాభా 15 రెట్లు అనగా 3 లక్షల మంది ప్రజలు ఎన్నికల సభలో పాల్గొన్నారు.

శ్రీ నెహ్రూ ఆ సభలో ప్రసంగిస్తూ కులతత్వాన్ని నిరసించారు అది అల్పకులాల వారిపై అగ్రకులాల వారి పెత్తనానికి సూచన అన్నారు-

కాంగ్రెసు ఆశయాలు, చరిత్రను వివరిస్తూ, కుల, మత ప్రాతిపదికపై అంతర్గతంగా విభేదాలు ఏర్పడ్డాయని ప్రధాని హెచ్చరించారు. ప్రతి వారూ తమ మనస్సాక్షిని ఎదుటి మనుషులనుకూడ గౌరవించాలి, మత ప్రాతిపదికపై ఓటు అడగడం ప్రజల్ని మోసపుచ్చడమే.

ప్రధాని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల్ని ప్రస్తావించి అది భారతదేశ గ్రామ జీవనంలో విప్లవాన్ని రేగలవన్నారు.

గాంధీజీ కాలంలో శాంతియుత పద్ధతిలో దారిద్ర్య, నిరుద్యోగాలపై యుద్ధాన్ని జరపవలసి ఉన్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెసు దేశంలో పంచాయితీ రాజ్యాన్ని నెలకొల్పి అనేక అభివృద్ధి పథకాల్ని క్రిందనుంచే నిర్వహిస్తూ ప్రజా వనరుల్ని తీర్చుకున్నదని ఆయనన్నారు. "మనం దేశాన్ని త్వరితగతిని అభివృద్ధి పరచాలి- దీనికి కష్టించి పనిచేయాలి" అని ప్రజలకు జ్ఞాపకముంచుకోవాలని ఆయన అన్నారు-

అతరువాత శ్రీ నెహ్రూ ముజఫర్‌పూర్ నెట్టి అక్కడొక బ్రహ్మాండమయిన బహిరంగ సభలో ప్రసంగించారు-

## కమ్యూనిస్టుల దౌర్జన్యాలు

### మానుకొండ గ్రామ కాంగ్రెసుపై దాడి

వారిచే కొట్టబడిన శ్రీ జి. వెంకటయ్య మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఖమ్మంసాగర్ నియోజక వర్గంలోని సోమదేవరపల్లి గ్రామంలో కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులచే కొట్టబడిన కాంగ్రెసు కార్యకర్త శ్రీ జి వెంకటయ్య వరంగల్‌లోని బాపూజీ గాంధీ ఆసుపత్రిలో చనిపోయినట్లు పదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి చేరిన వార్త తెలియ చేస్తున్నది (శ్రీ వెంకటయ్యపై దౌర్జన్యం జరిగిన విధానాలు నిన్న కే (బ్రజా)లో చదివినవి)

ఖమ్మంసాగర్ నియోజక వర్గంలోని మానుకొండ గ్రామ కాంగ్రెసు కమిటీ కార్యాలయంపై కమ్యూనిస్టులు గత రాత్రి దాడిచేసినట్లు పి-సి సి-కార్యాలయానికి మరో వార్త చేరింది.

(ఎ-ఎన్-ఎస్-)

## ఉపాధ్యాయుల స్థితిగతులు

### అభివృద్ధికి తగు సూచనలు చేయవలసిందిగా

ఆర్థిక కమిషన్‌కు ప్రభుత్వవిజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయుల పరిస్థితులపై విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎన్ వి అయ్యంగార్ ప్రభుత్వ మేమంతరపుశ ఆర్థిక కమిషన్‌కు ఒక జ్ఞాపకాన్ని సమర్పించారని విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభిరామారావు నేడు విలేఖరులకు తెలిపారు.

ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో 60,000 మంది ప్రాథమికోపాధ్యాయులు, 5 వేలమంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, 2,000 మంది లెక్చరర్లు, ప్రొఫెసర్లు ఉన్నారు. వారి స్థితిగతుల్ని అభివృద్ధి చేయడానికి సుమారు 3 కోట్లలోకూడిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి ఈ విషయమై తగు సలహాలు యివ్వాలిందిగా రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక కమిషన్‌ను కోరింది. ఈ సమస్యపట్ల ప్రభుత్వం తన శ్రద్ధ తీసుకొంటున్నందున ఉపాధ్యాయులు తొందరపడి యెట్టి చర్యనైనా గైకొనడం వారికేనష్టమని మంత్రిఅన్నారు.

శ్రీ కె సంతానం అధ్యక్షతలో కేంద్ర ప్రభుత్వము నియమించిన ఆర్థిక కమీషన్ ఫిబ్రవరి 14 వ తేదీన లేక్‌వ్యూ అతిథిగృహంలో పత్రికా విలేఖరులతో సమావేశమైనప్పటి చిత్రం

## ఎన్నికల ఒప్పందాలు స్థిరంగా నిలిచేవికావు

### ప్రతిపక్షాలను విశ్వసించక కాంగ్రెసుకే ప్రజలంతా ఓటుచేయాలని అగ్నిభోజ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15

యు. పి. కి చెందిన ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ అగ్ని భోజ్ నేటి సాయంత్రం ప్రతాపగిర్జీ కోట్లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతిపక్షాలు తొందరపాటులో ఏర్పరచుకొన్న ఎన్నికలఒప్పందాలు ఎట్టి ప్రయోజనాన్నీ చేకూర్చలేవన్నారు. అట్టి ఒప్పందాలు శాశ్వతమైన ఏకీకృత విధానాలనూ, కార్యక్రమాలనూ సూచించలేవన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ స్థిరపడుటకు కాంగ్రెసు చేసిన కార్యాన్ని నెరవేర్చినదని ఆయనన్నారు. పరోక్షముగా అందరికీ ఓటు హక్కు యిచ్చినది. కాంగ్రెసు జాగీర్దారీ విధానాన్ని రద్దు చేయడమేగాక దేశం ఐక్యమయ్యేటట్లు చేసింది. రాజరికం రద్దయింది. సమర్థవంతమైన పరిపాలన నెలకొల్పబడింది. ఈ దేశంలో సాధించబడిన అభివృద్ధి మార్షల్ బుల్గానిన్, క్రుశ్చేవ్, చౌఎన్‌లైలతోపాటు విదేశ సందర్శకుల ప్రశంసల్ని పొందినది.

రష్యా కమ్యూనిస్టులు తమ నాయకుల పట్ల ఎంతో గౌరవాన్ని కలిగి దేశాభ్యున్నతికి పూర్తిగా సహకరించి పనిచేస్తున్నారు. కానీమన దేశంలోని కమ్యూనిస్టులు కాము ప్రజాసేవకులమని చెప్పుకొంటూనే ద్వితీయప్రపంచ యుద్ధ కాలంలో కాంగ్రెసు స్వాతంత్ర్య పోరాటాన్ని అణచివేయడం బ్రిటిషువారితో సహకరించారు

ప్రతిపక్షాలు కేవలం కాంగ్రెసును వ్యతిరేకించడానికే ఎన్నికల ఒప్పందాల్ని చేసుకొన్నవని ఆయన విమర్శించారు.

నేడు వారు పదవ పరిస్థితుల్ని పరిశీలించిన తరువాతనే ఓటు చేయవలసిందిగా అయిన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నగర ఎన్నికల కమిటీ కన్వీనర్ శ్రీ నర్సింగ్ ప్రసాద్ జైస్వాల్ శ్రీ అగ్నిభోజ్‌కు స్వాగతం చెప్పారు. పండిట్ నరేంద్రజీ వందన సమర్పణం చేశారు.

కాంగ్రెసు శ్రీ వి. వి. [illegible] మంత్రి శ్రీ గోపాలరావు ఎల్లెపె, బానుదేవ నాయక్‌గారలు పాల్గొనిన వారిలో గలరు.

## కశ్మీర్ సమస్యపై చర్చ ప్రారంభం

### ఇండో-పాక్ వివాదం బ్రిటన్‌కు విచారకరమని పియర్సన్ వివరణ

న్యూయార్క్, ఫిబ్ర 15

నేడు ఐక్య రాజ్య సమితి భద్రతామండలిలో కాశ్మీర్ సమస్య తిరిగి చర్చకు వచ్చినప్పుడు ముందుగా బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ ప్రసంగిస్తూ తాము చిరకాలముగా కలసిమెలసి ఉంటున్న కామన్వెల్తులోని రెండు దేశాలమధ్య వివాదము యింతకాలం కొనసాగడం బ్రిటన్‌కు చాలా ఆందోళనకరంగాఉందన్నారు ఇండియా, పాకిస్థాన్‌లకు అంగీకారయోగ్యంగా ఉండే పరిష్కారాన్ని సాధించాలనే బ్రిటన్, కాశ్మీర్‌పై ముసాయిదా తీర్మానంతో పంపించిన యితర దేశాలూ బాంధిస్తున్నవని ఆయనన్నారు-

ఉభయ దేశాలూ సమితి లోగడ తీర్మానాలకు కట్టుబడి ఉంటామని ప్రకటించడం సంతోషకరమని ఆయనన్నారు.

## వర్కింగ్ జర్నలిసుల జీతాలు

### వచ్చేనెలాఖరుకు నిర్ణాయక సంఘం నివేదిక

నాగపూర్, ఫిబ్రవరి 15

వర్కింగ్ జర్నలిస్టులజీతనిర్ణాయక సంఘం తమనివేదికనుతూర్చి ఆఖరుకో, మిగిలి ప్రారంభంలోపు భ్రు క్యా ణి కి అందజేయగలదని కేంద్ర డిప్యూటీ కార్మికమంత్రి అబిలీ అహర్యాయ్ నిన్న యిక్కడ ప్రస్తావించారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో 25 అభివృద్ధి బ్లాకులు

### కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన వైనం

### నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ఈసంవత్సరం ఖర్చుకు రు. 5.5 కోట్ల కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

నాగార్జునసాగర్ డాం మరియు కాలువ పనికి 1957-58 సంవత్సరానికి రు. 13 కోట్లు అవసరమని బోర్డు అంచనాలు వేసినాభారత ప్రభుత్వం రు. 5 5 కోట్లనే కేటాయించినట్లు తెలుస్తున్నది.

ఈ సంవత్సరం రు. 3 కోట్లను కేటాయించినా పొంతేశక నిపుణుల కొరత వలన బోర్డు రు. 140 లక్షలనే ఖర్చు చేయగల్గింది. అయితే ఆ మొత్తాన్ని త్వరలో ఖర్చు చేయాలని బోర్డు భావిస్తున్నది

బోర్డు రు. 13కోట్ల ఖర్చు అందనాటేయగా నిపుణుల సంఖ్యం చానిది రు. 8 5 కోట్లకు తగ్గించినది.

### మరో 25 జాతీయ విశాల సర్వీసు బ్లాకులు

భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు మరో 25 జాతీయ విశాల సర్వీసు బ్లాకుల్ని కేటాయించినట్లు తెలుస్తున్నది. వివిధ జిల్లాల అవసరాల్ని బట్టి వాటిని అకులు జరిపే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది

ప్రస్తుతం ఆంధ్రలో 89, తెలంగాణాలో 34 జాతీయ విశాల సర్వీసు బ్లాకులున్నవి వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యము యివ్వడమే ఈ విషయమై ప్రభుత్వ విధానమని కేంద్రాక అధికార ప్రతినిధి అన్నారు.

### ప్రాజక్టుల ప్రారంభం

1956 మధ్యలో విశాఖ జిల్లాలోని అరకు, పులుకు పేటలలో రెండు బహుళ ప్రయోజక ప్రాజక్టుల ప్రారంభించబడినవి. తెలంగాణలో నర్సంపేట (వరంగల్ జిల్లా), ఉట్నూరు- (ఆదిలాబాదు జిల్లా)లలో అట్టి ప్రాజక్టులే నెలకొల్పబడినవి.

ఈ పథకాల ప్రకారం ప్రతి ప్రాజక్టుకూ విదేశాలలో రు. 2 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుంది. బహుళ ప్రయోజక ప్రాజక్టులకు సంబంధించిన, వివిధ కార్యకలాపాలకు అవసరమైనవి

మాజీ ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ ఒక ప్రకటనలో తాను స్వతంత్ర అభ్యర్థి శ్రీ వందే మాతరం రామచంద్రరావును బలపరుస్తున్నట్లు జరిగే ప్రచారాన్ని ఖండిస్తూ తాను కాంగ్రెసు వాడి అయినందున స్వతంత్ర అభ్యర్థిని బలపరచజాలనన్నారు. శ్రీ వి. రామానే గెలిపించ వలసిందిగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## సోవియట్ విదేశాంగ మంత్రిగా గ్రోమికోవ్

### షెపిలోవ్ స్థానంలో నియామకం

మాస్కో, ఫిబ్రవరి 15

సోవియట్ విదేశాంగ మంత్రిగా షెపిలోవ్ స్థానంలో ఆండ్రీగ్రోమికో నియమించబడినట్లు నేడు మాస్కో రేడియో ప్రకటించినది.

గ్రోమికో యింతవరకూ విదేశాంగ ఉపమంత్రిగా ఉంటూన్నారు

చాలకాలముగా సోవియట్ విదేశాంగ మంత్రిగా ఉంటూండే మాలటోవ్ మధ్యలగించి కొంతకాలంక్రితం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా నున్నట్ల ప్రభుత్వం తన శ్రద్ధ తీసుకొంటున్నందున ఉపాధ్యాయులు తొందరపడి యెట్టి చర్యనైనా గైకొనడం వారికేనష్టమని మంత్రిఅన్నారు.

"ప్రావ్దా" సంపాదకుడు షెపిలోవ్‌ను నియమించడం పాఠకులకు విదితమే

షెపిలోవ్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకి కార్యదర్శిగా ఎన్నుకోబడినట్లు 'టాస్' వార్తాసంస్థ పేర్కొన్నది.

షెపిలోవ్‌ను విదేశ వ్యవహారాల మంత్రి పదవినుండి తొలగించి, అతనికి పార్టీలో నియోగించాలనన్నదీ సోవియట్ ప్రెసిడియం (పార్లమెంట్) నిర్ణయించినది.

## హైదరాబాద్‌కు బక్షీరాక

### ఫిబ్రవరి 22 వ తేదీన ఎన్నికల ప్రచార నిమిత్తం

హైదరాబాదు, ఫిబ్ర 15

కాశ్మీర్ వ్యవహార బక్షీ గులాం మహమ్మద్ ఫిబ్రవరి 22 వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు

శ్రీ బక్షీ నగరంలో ఉన్న ఒక్కరోజులోనూ హైదరాబాదు నగర కాంగ్రెసు కమిటీ యేర్పాటుచేసే బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 23వ తేదీన నాగపూర్ బయలుదేరి వెళుతారు.

ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమేనన్ నాలుగురోజుల పర్యటన నిమిత్తం ఫిబ్రవరి 21 వ హైదరాబాదుకు వస్తున్నారు. ఆమె కూడ ఉభయ నగరాలలో బహిరంగ సభలలో ప్రసంగించి ఫిబ్రవరి 24 వ తేదీన నాగపూర్ బయలుదేరి వెళుతుంది.

## శ్రీ ఇ. వెంకట్రామ నర్సయ్య

(వరదన్నపేట నియోజక వర్గం)



శ్రీ వెంకట్రామ నర్సయ్యగారు తెలుగు, ఉర్దు, ఇంగ్లీషు భాషలలో విశేషమున్నవారు. వరంగల్‌లోని ఆంధ్ర విద్యాభివర్ధిని హైస్కూలు (ప్రయివేటు ఎయిడెడ్ స్కూలు) మేనేజింగ్ కమిటీసభ్యులు వీరు తమ నియోజక వర్గంలోని పర్వతగిరి గ్రామంలో పాఠశాల భవనసౌకర్యాల సంఘం అధ్యక్షులుగా గత యేడాది అంతా కృషిసలిపి విరాళాలు ప్రోగు చేసి పనులు పూర్తి చేశారు. తమ కాలాకా గ్రామాల్లోని అనేక పాఠశాల భవనాల నిర్మాణాలకట్ల శోభాసక్తులు కనబరుస్తున్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శుల్లో వీరొకరు. వీరి స్వగ్రామం కల్లెడ. ఆ గ్రామంలో రోడ్లు, వీధులు అభివృద్ధి పరచుటకట్ల రెండు ఫెయిర్ వెదర్ రోడ్లు నిర్మించుటకు ఎంతో కృషిచేసి విజయం పొంది గ్రామాభివృద్ధిని సాధించారు. కరణాల్ల రోజుల్లోను తర్వాతకూడా స్వాతంత్ర్య పోరాటానికి మొత్తం వీరికుటుంబం కాంగ్రెసుకు ఎంతో సాయపడింది. అంతర్వర్ణ వివాహాలు మున్నగు సాంఘిక సంస్కరణలంటే అభిమానం. స్వయంగా తన మేనల్లుడు అంతరూర్ని వివాహం జరిపించారు.

వీరు వరంగల్ మార్కెటు కమిటీలో రైతుల ప్రతినిధిగా సభ్యత్వం కలిగిఉన్నారు. కాలాకా అభివృద్ధి సంఘం సభ్యులు వరంగల్ జిల్లా భూదాన యజ్ఞసమితి (అధ్యక్షులు స్వయంగా 175 ఎకరాల వరకు భూదానం చేశారు. ఆలిండియా ఫార్మర్స్ కౌన్సిల్‌లో వీరు జిల్లా ప్రతినిధికూడా.

## శ్రీ బి. రంగ నాయకులు

(ములుగు నియోజక వర్గం)



శ్రీ బి. రంగ నాయకులుగారి వయస్సు 33 ఇంటర్మీడియట్ వరకు చదివారు. విద్యార్థి దశలోనే క్రీడా రంగమున్నా, ఆయా సమితులకు ఎన్నికలన్నా ఎక్కువ ఆసక్తి చూపేవారు. 1942 క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. జైలు నుండి విడుదలై వార్ధా సేవాగ్రామంకు పోయి చేనిక్ విద్యా శిక్షణ పొందారు. తిరిగివచ్చి వరంగల్ జిల్లా సంభంపల్లిలో చేనిక్ విద్యా కేంద్రాన్ని స్థాపించి ఖద్దరు, నేత, అంబర్ ఛర్కా మున్నగు పరిశ్రమలను విజయవంతంగా నిర్వహించారు. వరంగల్ కాలూకా గ్రామాల్లోని ప్రజల వివిధ సమస్యలపట్ల ఎంతో శ్రద్ధ తీసుకొని పనిచేస్తూ కరణాల్ల రోజుల్లో సత్యాగ్రహం జరిపారు. మొదటినుండీ స్టేట్ కాంగ్రెస్ ప్రముఖ కార్యకర్తలు.

మొదటి స్టేట్ కాంగ్రెస్ డెలిగేట్‌గా ఎన్నికై తర్వాత వరంగల్ జిల్లా సంఘ కార్యదర్శి అధ్యక్షులు కూడా. టి-సి-సి -అధ్యక్షులయ్యారు. 1954 లోను 1956లో జరిగిన డైరెక్టుగా తర్వాత జరిగిన కనిపేరు రే పేర పారిశ్రామికులు, దర్శనపరిశీలన సంస్థలను నిర్వహించారు. 1952 జనవరినుండి వరంగల్ రెనుకబడిన తరగతుల సంస్థ కార్యదర్శిగా ఉన్నారు. వరంగల్ దర్శనపరిశీలన సంస్థ కార్యదర్శి అధ్యక్షులు కూడా.

సమయం సంగీ ఘంటలు బి. విడియము 2 40 పూర్వ మను 12 14 కా. వ 6 43 మొ; 8 10 వరకు. తిథి (2+3) ద్వయము

### కుటుంబం: సమాజం

దేశంలో వేలకొలది యేండ్లుగా జనం కృషి చేస్తూ వుంటున్నారు. ఇట్లుండగా, యిక్కడ సమాజంలేదని వినోబా అంటాడే యిదేమి చిత్రం అని కొందరగా శ్చర్యపడెదరు. నిజమే జనం చిరకాలంగా ఈ గడ్డమీద జీవిస్తూ వున్నారు. కాని వారికి సామాజికస్థాయి, చైతన్యమురాలేదు, పదివేల యేండ్లనుంచీ పురాతన వ్యవస్థవున్నది. ఆదిగాక కుటుంబం అనే సమూహము ఒకటున్నది. దానిని దాటి సమాజానికి మనం పోలేదు.

—వినోబా

# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఫిబ్రవరి 16

శనివారము

## లాభదాయకమైన కనీస ధరలు

మూడు రోజుల క్రింద ఒకానొక సభలో ప్రసంగించుచు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రిగారు రైతులకు లాభదాయకమైన కనీస ధరలు అభించవలసిన అవశ్యకతను గూర్చి ప్రస్తావించిరి. ఈ సందర్భమున వారి ప్రసంగములోని క్రింది మాటలు గమనించదగియున్నవి. "..... నిలుకడలేని ధరలు, దారిద్ర్యము, కొంతవరకు కర్షకుల అజ్ఞానము, రైతుల నిస్సహాయస్థితికి కారణాలు. ఈ స్థితి ఇట్లే కొంతకాలము ఉన్నచో ప్రభుత్వ పథకాలు తారుమారుకాక తప్పవు. ప్రభుత్వము యితర రంగాలలో పథకాలు వేసి ఉత్పత్తినిగూర్చి ఆలోచనాలు చేయవచ్చునేమో గాని వ్యవసాయ రంగములో ఆటువంటిది సాధ్యము కాజాలదు. లాభార్జనలేని యే రంగంలోను వ్యక్తి ఉత్సాహ పూరితముగా పని చేయజాలడు. ఆ సూత్రమే వ్యవసాయ దారునికికూడ వర్తించు చున్నది. నేడు కర్షకుడు తాను ఉత్పత్తి చేసిన ధాన్యము మరియు వస్తువులమీద యింత లాభము రాగలదని స్పష్టముగా చెప్పజాలడు ... కావున లాభదాయకమైన కనీస ధరల నిర్ణయము జరుగనంతవరకు వ్యవసాయరంగములోతగిన పురోభివృద్ధి జరుగుట కష్టము." కనీస ధరలు రైతుకు లభింపజేయవలసిన ఆవశ్యకతను గూర్చి మా సంపాదకీయాలలో పలుమారు ప్రస్తావించియున్నాము. వ్యవసాయ శాఖ మంత్రిగారు యీ సంగతులను ఆమోదించుట ముదావహము.

తన ధాన్యమునకు, సరకులకు లాభదాయకమైన కనీస ధరలు లభించకపోవుటచేత రైతు, వ్యవసాయ అభివృద్ధిని గూర్చి తగినంత పెట్టుబడిని పెట్టి శ్రద్ధ వహించలేక పోవుచున్నాడు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన రైతు ప్రత్యేకముగా తెలంగాణ జిల్లాలో తనకు వ్యవసాయము మీద లభించు ఆదాయముతో జీవనందిన జీవితావసరాలను పూర్తి చేసుకొనలేక, ఋణగ్రస్తుడు కాక తప్పనప్పుడు, వ్యవసాయాభివృద్ధికొరకు తగినంత డబ్బును పెట్టుబడి పెట్టగలుగుట చాల కష్టమైనపని. వ్యవసాయాభివృద్ధి కావలెనన్నచో, అది లాభదాయకమైన వృత్తిగా నుండవలెను. అప్పుడే విద్యావంతులైన యువకులు అధికసంఖ్యలో పల్లెటూళ్ళవైపు, వ్యవసాయం వైపు ఆకృష్టులు కాగలరు.

ఈ సందర్భమున ప్రసంగించిన వ్యవసాయశాఖ డైరెక్టరుగారు ప్రస్తుతము నూరు గ్రామాలకు ఒక డిమాన్స్ట్రేటర్ కలడనియు, అందుచేత యిన్ని గ్రామాలు ఒక ఉద్యోగి తిరిగి రైతులకు కావలసిన విజ్ఞానము లభింపజేయుట సాధ్యం కాకపోవుచున్నదనియు తెలిపినారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము యీ సత్యమును గమనించుట అవసరము. తగినంత పెట్టుబడి మేలిరకపువిత్తనాలు, అవసరమైన యెరువులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను గూర్చిన విజ్ఞానము, రైతులకు లభింపజేయుటకు తగిన యేర్పాటులను చేయవలసిన అవసరముకలదు. ఈ యేర్పాటులతోపాటు లాభదాయకమైన కనీసధరలు లభించినప్పుడే రైతు బాగుపడగలడు; వ్యవసాయము అభివృద్ధి చెందగలదు.

## ప్రతిపక్షాలకు మురార్జీ పిలుపు

### కాంగ్రెస్‌లో చేతులుకలిపి దేశపునర్నిర్మాణంలో భాగస్వాములు కండి

కాన్పూర్, ఫిబ్రవరి 14

కాంగ్రెసులో చేతులుకలిపి దేశపునర్నిర్మాణ కృషిలో భాగస్వాములు కావాలనిగా దేశంలోని రాజకీయ పక్షాలకు కేంద్ర హోం మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు విజ్ఞప్తి చేశారు.

నేడిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తున్న శ్రీ దేశాయ్ ప్రతిపక్షాల వినాశకర కార్యకలాపాల్ని విమర్శిస్తూ వారి శక్తిని దేశపునర్నిర్మాణంలో వినియోగిస్తే భారతదేశం బలవత్తర మయ్యేదని ఆయనన్నారు.

ప్రతిపక్షాలు మతతత్వం, రాష్ట్రీయతత్వాల్ని ప్రేరేపించి దేశాన్ని బలహీన పర్చినవని ఆయనన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా సంకుచిత భావాల్ని వర్జించాలనిఆయనన్నారు.

కాంగ్రెసు ఒక్కటే ప్రజలకు మంచిచేయగల సత్తాగల రాజకీయ సంస్థ, ఆర్థిక పురోభివృద్ధి, సాంఘిక పునరుద్ధరణకు కృషిచేస్తున్న పార్టీ దేశంలో కాంగ్రెసు ఒక్కటే నన్నారు.

## కాంగ్రెస్‌నే బలపర్చాలి

### అగ్నికులక్షత్రియ సంఘ నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్ర 14.

ఇటీవల యిక్కడ జరిగిన అగ్నికులక్షత్రియ సంఘ కార్యకర్తల సమావేశమునకు ప్రత్యేకాతిథి ఎడిటర్ శ్రీ వి. నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

సభలో ఆంధ్రరాష్ట్ర అగ్నికులక్షత్రియసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అవసరగడ్డ నాగభూషణంగారు మాట్లాడుతూ భారతదేశ ఉజ్జ్వల భవిష్యత్తు నుద్దేశించి భారత ముఖ్యమంత్రి ఆదేశానుసారము నేటి లోకసభలు, శాసనసభలఎన్నికలలోపాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచి వారి విజయమునకు అగ్నికుల క్షత్రియులంతా కృషిచేయవలసిన కార్యక్రమ ఎంతైనా ఉన్నదని వివరించారు.

సభలో శ్రీయుతులు నాయుడు రామానుజం, నడకుదుటి వెంకట్రావు, ఇల్లింగి రాజారావుగార్లు కాంగ్రెస్‌ను బలపరుస్తూ మాట్లాడిరి. అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారి ప్రభుత్వమును అభినందిస్తూ మాట్లాడిరి.

## శ్రీ త్యాగరాజ గానసభ

### అష్టమ వార్షికోత్సవాలు

సికింద్రాబాద్, ఫిబ్ర 15

వాగ్గేయకారుడు శ్రీ పి. కందారెడ్డిగారి అధ్యక్షతన ఫిబ్రవరి ఉదయం శ్రీత్యాగరాజస్వామి ఆరాధనతో శ్రీ త్యాగరాజ గానసభ అష్టమ వార్షికోత్సవాలు యీ రోజు ఆరంభమయ్యాయి. ఆహాయంత్రమున కుమారి కె. భాగ్యలక్ష్మి, కుమారి రాజ్యలక్ష్మి గాత్రకచేరీ జరిగింది. రాత్రి కళాకౌముది నాట్యమండలి విజయవాడవారి 'హరిశ్చంద్ర' నాటక ప్రదర్శన జరిగింది.

ఫిబ్రవరి 3 సాయంత్రం 6 గంటలకు 'అంధ్ర బాలగాయకరత్న' యస్-యస్ సుబ్రహ్మణ్యశర్మగారి గాత్రకచేరీ, సికింద్రాబాద్ మేయర్ శ్రీ ముకుందదాస్ మలాసీగారి అధ్యక్షతన శ్రీ పేరి సుబ్బారావు, శ్రీ మహదేవ్ రాధాకృష్ణశాస్త్రిగార్ల ప్రక్క వాద్యములతోను జరిగింది.

ఫిబ్రవరి 4 ఆంధ్రప్రదేశ్ రక్షణ దార్ల శాఖామాత్యులు శ్రీ మందుముల నరసింగరావుగారి అధ్యక్షతన ఆంధ్రా ఆర్టిస్టు అసోసియేషన్, తెనాలి వారి 'మహక్షేత్ర' నాటక ప్రదర్శనం జరిగింది.

ఫిబ్రవరి 5న న్యాయమూర్తి శ్రీ పూనమాటి సత్యనారాయణరాజుగారి అధ్యక్షతను శ్రీ టి-ఆర్ మహాలింగంగారి వేణుగాన కచేరీ అత్యంత ఆకర్షకంగా 5 గంటలసేపు శ్రోతలను ఆనంద లోకాలకు తీసుకొని పోయింది. చి॥ విసాయిగారా (14 సం॥) ఘటవాద్యం వాయించారు.

ఫిబ్రవరి 6 సికింద్రాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీ శిర్నం సత్యనారాయణగుప్తగారి అధ్యక్షతను శ్రీమతి యస్-యల్ గాన సరస్వతి గాత్రకచేరీ జరిగింది.

ఫిబ్రవరి 7 శ్రీ కల్వసూర్యనారాయణగుప్తగారి అధ్యక్షతనమంగళం సోదరీమణులు కుమారి అమృతలక్ష్మి, రాజ్యలక్ష్మి గాత్రకచేరీ జరిగింది.

ఫిబ్రవరి 8 ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతను కుమారి మంగళం సరస్వతి, తి॥ యం. లలితల భరతనాట్య ప్రదర్శన జరిగింది. కుమారి విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి సహకారగానం నిర్వహించారు.

ఆ రాత్రి సాహిత్య భూషణ, విద్వాన్, శ్రీ ములుకట్ల సదాశివ శాస్త్రిగారి 'త్యాగరాజ చరిత్ర' హరికథా కాలక్షేపం జరిగింది.

ఫిబ్రవరి 9, 11 శ్రీ త్యాగరాజ గానసభ సహకార్యదర్శి విజయవాడ శ్రీ రాజారాజేశ్వరీ నాట్యమండలి వారి 'భూకైలాసం' నాటకం 9వ తేదీ రాత్రి ప్రదర్శింపబడింది.

11వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ కళా వెంకట రావుగారి అధ్యక్షతను శ్రీ రాజారాజేశ్వరీ నాట్యమండలి వారి 'చిత్రనారాయణ' నాటక ప్రదర్శనం జరిగింది.

ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి సమర్థతతో నిర్వహించిన శ్రీ త్యాగరాజ గానసభ, నిర్వాహకులు కార్యక్రమాలను విజయవంతం చేయుటకు యానభక్తితో సాహకార్యాన్ని ప్రదర్శించిన కళాకారులు అభినందనీయులు.

## పోస్టు ద్వారా ఓటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

పోస్టు ద్వారా ఓటుచేసే సౌకర్యాలు కొన్ని తరగతుల వారికి ఏర్పాటు చేయబడ్డాయి. ఆ సౌకర్యాలు లేకపోతే వారు ఓటు చేయడానికి అవకాశం వుండదు. కొంతమంది ఉన్నత వ్యక్తులకు, సాయుధ సేనల సిబ్బందికి, విదేశాలలోని భారత ప్రభుత్వ ఉద్యోగులు, పైమూడు తరగతుల వారి కార్యక్రమాలకు యీ సౌకర్యం కల్పించబడింది.

ఉన్నత వ్యక్తులలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు లోక్ సభ స్పీకరు, డిప్యూటీ స్పీకర్లు, రాజ్యసభ అధ్యక్షుడు, రాష్ట్ర గవర్నర్లు, లెఫ్టినెంటు గవర్నర్లు కలరు.

ఇంతేగాక స్పీకరు డిప్యూటీ డిప్యూటీ స్పీకరు వారికి, ప్రభుత్వోద్యోగులు, పోలింగు ఏజెంట్లు, ఎన్నికల సమయంలో ఇతర చోట్ల వుంటారు కాబట్టి వారికికూడ యీ సౌకర్యం కల్పించబడింది.

పోస్టు ద్వారా ఓటు చేయడానికి అర్హులైన వ్యక్తులకు కార్యాలయ పత్రం, దానికి సంబంధించిన నిబంధనలు, ఓటువేసే క్రమం తెలియజేస్తూ ఆ వ్యక్తికి పోస్టులో పంపబడుతాయి.

పైన పేర్కొనబడిన ఉన్నతవ్యక్తులు, సాయుధసేనల సిబ్బంది, విదేశాలలోని భారతప్రభుత్వోద్యోగులు ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీకి ముందు తమ శాశ్వత నివాస స్థలాల పేర్లను - ఉద్యోగరీత్యా నివసించే స్థలాలు కావు-ఆయారాష్ట్రాల చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసర్లకు తెలియచేయాలి ఆయాచోట్ల ఓటర్ల జాబితాలలో వారిపేర్లు పోస్టల్ ఓటర్లుగా నమోదు చేయబడతాయి- అట్టివారి కార్యక్రమాలకుకూడా యీనదుపాయం వర్తిస్తుంది.

రాష్ట్రప్రభుత్వాలు తమఅధీనంలో ప్రివెంటివు డిటెన్షనుశాసనం క్రింద గల డిటెన్యూలు పేర్లను, ఆయాసియోజకవర్గాల రిటర్నింగు ఆఫీసర్లకు తెలియచేయాలి- డిటెన్యూలు స్వయంగాకూడ, నిర్బంధ కాలంలోగా, రిటర్నింగు ఆఫీసర్లకు తెలియ చేయవచ్చును.

అదే విధంగా ప్రిసైడింగు ఆఫీసర్లు, పోలింగు ఏజెంట్లు, ఎన్నికల డ్యూటీలోవుండే ప్రభుత్వోద్యోగులు ఆయా రిటర్నింగు ఆఫీసర్లకుతెలియచేసి, పోస్టల్ ఓటర్లుగా చేరవచ్చును.

### పోలింగుకార్యక్రమం

పర్లాకిమిడిలోని బృహత్తర ప్రజాస్వామిక వ్యవస్థగా పేర్కొన్న భారత దేశపు జనాభాలో సగం మంది అనగా సుమారు 19 కోట్ల మంది లక్షలమంది ప్రజలు ఫిబ్రవరి 24వ తేదీన జనరలు ఎన్నికల సందర్భంగా పోట్లుపేయడం ప్రారంభిస్తారు.

పోలింగు కార్యక్రమం ప్రారంభమయ్యే రోజున అనగా ఫిబ్రవరి 24వ తేదీన ఒరిస్సా పంజాబురాష్ట్రాలలో 19 నియోజక వర్గాలలో పోలింగు ప్రారంభమవుతుంది. ఈ పోలింగు కార్యక్రమం అంతమయ్యే వరకూ, అనగా మార్చి 14వ తేదీవరకు 19 రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్ లోని హిమాచ్ఛాదిత ప్రాంతాలు తప్పితే తక్కిన యావత్తు దేశంలో పోలింగు ఉద్ధృతంగా జరిగిపోతుంది.

మార్చిలో 6 రోజుల పాటు 400 నియోజక వర్గాలలో పోలింగు జరుగుతుంది- తర్వాతక్రమంగా పోలింగు విస్తృతి తగ్గి, మార్చి 13వ తేదీనాటికి 10 నియోజకవర్గాలలో పోలింగు జరుగుతుంది. తమిళనాడు, బెంగాలు, కేరళ రాష్ట్రాలలో సుమారు 50 నియోజక వర్గాలలో పోలింగు జరగడంలో పోలింగు కార్యక్రమం సమాప్తమవుతుంది. పోలింగు ఎక్కువ ఉద్ధృతంగా జరిగేరోజు ఫిబ్రవరి 26వ తేదీ. అనాడు 9 రాష్ట్రాలలోను 2 కేంద్ర పాలిత ప్రాంతాలలోను 594 నియోజక వర్గాలలో పోలింగు జరుగుతుంది.

లోకసభకు ఎన్నిక అయే 494 మంది సభ్యులలో 75 మంది షెడ్యూల్డు కులాలకు చెందిన వారుగానూ, 31 మంది షెడ్యూల్డు జాతులకు చెందిన వారుగాను ఉంటారు. రాష్ట్రశాసనసభలకు 2354 నియోజక వర్గాల నుండి 3206 మంది సభ్యులు ఎన్నికలవుతారు.

# కమ్యూనిస్టులు, స్వతంత్ర అభ్యర్థుల మోసంలో పడకండి

## ఓటును సద్వినియోగ పరచండి

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ గ్రామాల్లో శ్రీ రంగారెడ్డి, శ్రీ జె.వి. గార్ల ఉద్బోధ

ఇబ్రహీం పట్నం, ఫిబ్రవరి 15

ఇబ్రహీం పట్నం నియోజకవర్గానికి సంబంధించిన చింతపట్ల మేడిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల బహిరంగసభలు గత ఆదివారంనాడు రాష్ట్ర రిజిస్ట్రేషన్లమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారి అధ్యక్షతన జరిగాయి. సుస్థిర ప్రజాస్వామిక ప్రభుత్వ సాధనకు తమకే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలెనని రంగారెడ్డిగారు ఉద్బోధించిరి. వారు తమ ప్రసంగంలో "దార్శనికత్వానికి, అలాపక చర్యలకు ప్రతిష్ఠగన్న కమ్యూనిస్టులకు పోటుపేస, దేశాభివృద్ధికి ఆటంకం కలిగించ వద్దని ఓటర్లను కోరిరి- ఈ నియోజక వర్గంలో, గత ఎన్నికలందు పి.డి.ఎఫ్- అభ్యర్థిగా గెలిచి కాలూకా ప్రజల కష్టసుఖాలు చూడక తిరిగి ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ పుచిరెడ్డిగారు పోటీ నిలిచినారు-

అభ్యర్థులకుకాక పార్టీల మంచి చెడ్డలు గమనించి ప్రజలు వోటు చేయాలని, 72 సంవత్సరాలనుండి నిరంతరం దేశప్రజల యోగక్షేమాలకై పాటుపడుచున్న గొప్ప సంస్థ కాంగ్రెసేనని, ప్రజీవులవారిని మన దేశం నుండి పారద్రోలి ఎన్నో త్యాగాల కోర్చి సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రజలు తమ వోటుద్వారా సుస్థిరం చేయాలెనని రంగారెడ్డిగారు ఉద్బోధించిరి- శ్రీ రంగారెడ్డిగారు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు: "కమ్యూనిస్టులు, స్వతంత్రులు అదేవనిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించుటకు కాని స్వాతంత్ర్యం సాధించిన తరువాత దేశంలో ప్రభుత్వం కాపాడిన మహత్తరమైన కృషిని తెలుసుకోరు. ప్రజలకు తెలుపరు, ఈ విధమైన తప్పుడు ప్రచారముల వల్ల ప్రజలను దుర్భరపరచి వోట్లు సంపాదించుటకు ప్రయత్నిస్తున్నారు- దేశ కల్యాణమునకుగాని, ప్రజలకుగాని వారు ఏమీసేవ చేయలేదు- చేయలేరు కూడా.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కష్టనష్టాలనైనా సహించి దేశంలో ప్రతి పౌరునికి సమానమైన హక్కు, సుఖం కలిగించుటకు సాయశక్తుల కృషిచేస్తున్నది.

మొదటి పంచవర్ష ప్రణాళిక ద్వారా దేశంలో గొప్పగొప్ప పనులు జరిగినవి-

రెండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా గ్రామాల అభివృద్ధికి, పేద ప్రజల సౌకర్యాలకు ఎంతో అవకాశం కలుగనున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం దేశప్రజల దారిద్ర్యాన్ని తొలగించుటకు విశ్రమించకుండా కృషిచేయుచున్నది. భూ సమస్యలను తీర్చి దున్నేవానికే భూమి అనే సిద్ధాంతాన్ని అమలులోనికి తెస్తున్నది- విద్యా విషయంలో ఎంతో అభివృద్ధి చేసింది. జాగీర్దారీ విధానాన్ని తొలగించి జమీందారీ విధానాన్ని తొలగిస్తున్నది- నారిజనులు, స్త్రీల హక్కులు కాపాడుటకు ఎన్నో చానసాలు అమలులోకి తెచ్చింది దేశంలో సమానత్వాన్ని సాధించుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇంకా 5-10 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎంతో ప్రగతిని తేబోతున్నది, ప్రజల దేశాభివృద్ధిని విన్నవించి కమ్యూనిస్టులు- స్వతంత్రుల మాటలు నమ్మి మోసపోకండి.

కాంగ్రెస్ ద్వారానే గ్రామాలకు, దేశానికి లాభం చేకూరగలదు ఇట్టి పరిస్థితిలో ప్రజలు తప్పక కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి మీ వోటు హక్కును సార్థకం చేసుకోండి.

జిల్లా అధ్యక్షులు శ్రీ యం. భోజరెడ్డి కాలూకా అధ్యక్షులు శ్రీ ఎస్-అనంతరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి డా॥ లక్ష్మీనర్సయ్యగార్లు కూడా ప్రసంగించిరి.

ప్రతి సమావేశము తరువాత బుల్లి ఫ కార్యక్రమములు జరుపబడెను- పరిసర గ్రామాలనుండి పండల సంఖ్యలో ప్రజలు సమావేశములలో పాల్గొనిరి.

### శ్రీ జె. వి. ఉద్బోధ

గత మంగళవారం రాత్రి రావకొండ మైలవరం గ్రామంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె-వి-పరసింగరావుగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగెను.

దార్శనికత్వం చేయ కమ్యూనిస్టుల మాటలనమ్మి మీవోటును దుర్వినియోగం చేయవద్దనీ, ఎంతోకాలం నుండి దేశ క్షేమానికై పాటుపడుచున్న కాంగ్రెస్ ప్రభుత్వమును కృషిని మరువరాదనీ శ్రీ జె-వి-ప్రజలను కోరిరి.

కాంగ్రెస్ పంథద్వారా దేశానికి చేకూరిన లాభాలను శ్రీ జె-వి-వివరించుగా "కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాం, కమ్యూనిస్టు స్వతంత్ర అభ్యర్థుల్ని తోలిస్తాం" అని ప్రజలు నినాదములు చేసిరి. మూర్గంలో కాయకంపల్లి, పోలకంపల్లి గ్రామాలలోని ప్రజలు మంత్రి శ్రీ జె. వి. కి ప్రత్యేకమైనస్వాగతమొసగిరి.

పోల్కంపల్లిలో శ్రీ జె వి-ప్రసంగిస్తూ వోటుద్వారా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్‌తప్ప ఈ నాడు దేశంలో స్థిరప్రభుత్వాన్ని నుస్థిరంగా నిర్వహించి ప్రజలకు మేలు చేకూర్చగలవన్న పేరేలేదనివక్కాణించిరి

## ఈ యేడాదికి లక్షా 45 వేల టన్నుల ఫెర్టిలైజర్లు మంజూరు

### రెండో ప్రణాళికాంతానికి రాష్ట్రంలో 71 లక్షల టన్నుల ఫలసాయం ఆశింపు

హైదరాబాద్, ఫిబ్ర 15

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యక్తియ పంచవర్ష ప్రణాళికాంతానికి అనగా 1960-61 నాటికి 16 లక్షల టన్నుల అదనపు ధాన్యాను పండించి మొత్తం ధాన్యం ఉత్పత్తిని 71 లక్షలవరకు అభివృద్ధి పరచనిదే ఉద్దేశంతో కేంద్రం యీ యేడాది ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు వాడకం నిమిత్తం లక్ష 45 వేల టన్నుల ఫెర్టిలైజర్లను మంజూరు చేసింది- ఇది గత యేడాది కోటాకన్న 10 శాతం ఎక్కువ- ఈ కోటాలో లక్ష 70 వేల టన్నుల ఫెర్టిలైజర్లు ఆంధ్రప్రాంతానికి 25 వేల టన్నులు తెలంగాణ ప్రాంతానికి కేటాయించబడ్డాయి-

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ సాధనకు వ్యవసాయంలో ఫెర్టిలైజర్ల వాడకం అధికం ప్రోత్సహించారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో సుమారు 55 లక్షల టన్నులు అంతి. వ్యవసాయ ప్రజాభివృద్ధికాంతానికి అంచనా చేయబడిన సుమారు 71 లక్షల టన్నులలో 55-5 లక్షల టన్నులు, ఆంధ్ర నుండి 15-5 లక్షల టన్నులు తెలంగాణం నుండి ఆశించ బడుతున్నవి-

ఈ ఫెర్టిలైజర్ల పంపిణీ విధానాన్ని ఆలోచించేందుకు సహకార సంస్థల రిజిస్ట్రారు ఇటీవల రాష్ట్రంలో ఏర్పరచిన కోఆపరేటర్లు, వ్యవసాయ కార్మిక సమావేశాలకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, సహకార మంత్రి శ్రీ జి- సంజీవయ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి కాశేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఆంధ్రలో సహకార శాఖలు, తెలంగాణలో మార్కెటింగు సొసైటీలు ఫెర్టిలైజర్ల పంపిణీకి చేపట్టి ఉన్నవి. 30 [illegible] ఫెర్టిలైజర్లను సేకరించి అమ్మనున్నాయి- గత యేడాది ఆంధ్రలో 60 లక్షల వరకు ఇలా లాభం పొందాయి కూడా-

బహిరంగ జరిగిన సమావేశంలో కొందరు రైతులు వర్షములేకపోవడం వల్ల ఫెర్టిలైజర్లు అమ్మించే పద్ధతిని మానివేయాలని అంగీకరించబడలేదట.

## ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ అపీలు

హైదరాబాదు నుండి కాంపల్లి స్టేషన్ రోడ్‌పైగల కార్యాలయ నిర్మాణము మార్చబడినది.

## నేరుగా సంప్రదించి ఇక లాభంలేదట

### కాశ్మీర్‌నుగూర్చి సిలోన్ ప్రధాని సూచనకు నెహ్రూవర్డి జవాబు

కరాచీ, ఫిబ్ర 15

కాశ్మీర్ సమస్యపై ఇండియాతో పాకిస్తాన్ నేరుగా చర్చలు జరిపినంత యీ పరిస్థితులలో ఏమీలాభించదని సిలోన్ ప్రధాని బండారునాయకే సూచనను పాకిస్తాన్ ప్రధానిమహమ్మదాలీ అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది- పాకిస్తాన్ అభిప్రాయాన్ని బండారునాయకే పాక్ ప్రధాని సుహ్రావర్దీ ఒక లేఖద్వారా తెలిపారు.

ఇండియాయాజమాన్యం సంప్రదింపుల పేరుతో ప్రజల్ని మోసగించి క్రమంగా కాశ్మీర్‌ను కబళిస్తూనే వచ్చిందని సుహ్రావర్దీ ఆ లేఖలో పేర్కొన్నారు- ఆసియా సమైక్యత కోసమైనా ఇండియా, పాకిస్తానులు నేరుగా సంప్రదించుకోవాలన్న బండారు నాయకే ఆకాంక్షగా సుహ్రావర్దీ యిటువంటి విజ్ఞప్తులు ఇండియాకు చేయాలిగాని పాకిస్తానుకు కాదు అనికూడా ప్రకాశపడ తెలుస్తున్నది.

### యూనోలో నాల్గు రాజ్యాల మసాయిదా తీర్మానం

న్యూయార్క్, ఫిబ్ర 15: తటస్థ భద్రతామండలి అధ్యక్షుడు స్వీడన్ ప్రతినిధి- ఆతడు తనకు వీలైన విధముగా కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌లో సంప్రదింపవలసినదిగా సూచిస్తూ భద్రతా మండలిలో నిన్న బ్రిటన్, అమెరికా, క్యూబా, ఆస్ట్రేలియాదేశాలతో మసాయిదా తీర్మానాన్ని తెచ్చాయి- భద్రతా మండలి అధ్యక్షుడు సుబార్ జారింగ్ యీ విషయంలో ఏప్రిల్ 15వ తేదీలోగా నివేదిక సమర్పించాలనికూడా కోరబడింది- కార్యదర్శి త్రిగ్వాలీ హామర్‌షోల్డ్, ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు, రెండు దేశాల ప్రభుత్వాల యీ విషయంలో సహకరించాలని కూడా అభ్యర్థించబడింది.

(యు- పి- ఐ-)

## విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి

శ్రీ జె వి- పరసింగరావుగారు 18వ తేదీన బయలుదేరి పర్యటనకు, వరంగల్లుకువెళ్ళి పర్యటన పేరు నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారసభలందు పాల్గొంటారు. 

## ఆంధ్ర బ్యాంకు, లిమిటెడ్,
(స్థాపితము 1923)
ప్రధాన కార్యాలయము: మచిలీపట్టణము

సీజను డిపాజిట్లు:

మా బ్యాంకు యోక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు 31-8 1957 తేదీలో నుండి అమలగునట్లు యీ క్రింద సుదాహరించిన వడ్డీ రేట్లకు 3 నుండి 6 మాసముల పరిమితికి తీసుకొనబడును.

1 రు. 1,000/- లు, అపైబడి మొత్తములకు, నూటికి సంవత్సరము, 3 అ చొప్పున.

2. రు. 5,000/- లు, అపైబడి మొత్తములకు, నూటికి సంవత్సరము. 3 4-0 అ చొప్పున.

3. రు. 10,000/- లు, అపైబడి మొత్తములకు, నూటికి సంవత్సరము. 3-8 0 అ చొప్పున.

4. రు. 25,000 లు అపైబడి మొత్తములకు నూటికి సంవత్సరము. 3-12-0 చొప్పున.

5. రు. 50,000 లు అపైబడి మొత్తములకు నూటికి సంవత్సరము. 4 అ చొప్పున.

విశ్వేశ్వరరావు రామచంద్రమూర్తి,
ఎం.బి.బి.ఎస్, డి.టి.బి.బి.టి.
జనరల్ మేనేజరు.



## సెంట్రల్ రైల్వే
రైళ్ళలో 2, 3 తరగతుల సీట్ల రిజర్వేషను

ఇందుమూలమున బ్రజలకు తెలియచేయునది రెండవ తరగతి సీట్లు బొంబాయి- పూనా రైళ్ళలోతప్ప మిగతావన్ని రైళ్ళలోను 3 రోజుల ముందుగాను మరియు బొంబాయి- పూనా రైళ్ళలో రెండు రోజుల ముందుగా రిజర్వు చేయబడును. అదేవిధముగా 3 వ తరగతి సీట్లు బొంబాయి- పూనా రైళ్ళలో తప్ప మిగిలిన అన్ని రైళ్ళలో 7 రోజుల ముందుగాను మరియు బొంబాయి- పూనా [illegible] రోజుల ముందుగా రిజర్వు చేయబడును.



## క్వీన్స్ బామ్
తలనొప్పులు, కీళ్ళ నొప్పులు, వాతపు నొప్పులు, గుండెజబులు, మొదలగు బాధలను వెంటనే నివారించును.

## జెర్మన్ కట్టర్
చీడ, తామర, గజ్జి మొదలగు చర్మవ్యాధులకు

స్టాకిస్టులు:- (1) పూరణ్‌చంద్ రణ్‌ఛోడ్‌దాస్ అండ్ సన్స్ గుల్‌జార్‌హౌజ్, హైద్రాబాద్.

(2) యల్. చిమన్‌లాల్, మహబూబ్‌గంజ్ హైద్రాబాద్.



8 వ సంయుక్త వారము
మహిళాలోకమునకు మార్గదర్శకురాలయిన పతివ్రత మహత్తర గాథ.
ప్రతివారు చూచి ఆనందించవలసిన అద్భుత చిత్రము,
వరలక్ష్మి పిక్చర్స్ వారి
## "సతీ సావిత్రి"
తారాగణం నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సూరిబాబు, సూర్యకాంతం,
సాగర్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు 2-30, 6-0, 9-30 గం॥
(Trupix) భవిష్యవాణి కానుక.



11 వ వారము
దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి
## "ఏక్-యులక్"
తారాగణం: ప్రదీప్‌కుమార్, వైజయంతిమాల.
ప్రభాత్ హైద్రాబాద్.
నేడు సా॥ 3-30, 6-30, 9-30 గం॥
(Cima) విచారిస్తున్న [illegible] రిలీజ్.


## బలమైన ప్రతిపక్షం నెలకొల్పడానికే కమ్యూనిస్టులయత్నం

భోపాల్, ఫిబ్ర 14

భారతదేశంలో బలమైన ప్రజాస్వామిక ప్రతిపక్షాన్ని నెలకొల్పడానికే తన పార్టీ ఉద్దేశిస్తున్నదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త నేడిక్కడ విలేకరుల గోష్ఠిని జరిపి ప్రకటించారు. ప్రజాభీష్టానికి అనుకూలంగా ప్రభుత్వ విధానం మారాలని తాము కోరుతున్నామని ఆయనన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచి, ప్రజల జీవన స్థాయిని పెంపొందించడానికి బదులే దేశ పునర్నిర్మాణ కార్యక్రమము శాంతి యుతంగా, ప్రజాస్వామిక విధానాలలో జరగాలని తాము వాంఛిస్తున్నామని ఆయనన్నారు.

అన్ని శాసన సభలలోనూ అన్ని పార్టీలకూ ప్రాతినిధ్యం ఉండాలని, కాంగ్రెసు మెజారిటీ కన్నా ఎన్నికలు కోరుతూ తాము ఎన్నికల ఒప్పందాలను చేసుకొంటున్నామని ఆయనన్నారు.

## మక్కా యాత్రార్థుల అభివృద్ధి

రియాద్, ఫిబ్రవరి 14

ముస్లింల యాత్రా స్థలమైన మక్కాను పెద్ద ఎత్తున అభివృద్ధి పరచుటకు సౌదీ అరేబియా ప్రభుత్వం పూనుకొంటున్నది.

ఆల్‌హజ్‌రామ్ మసీదువద్దన ఆ తర్వాత మక్కా యాత్రలో తుది ఘట్టమైన అరఫాస్థానపద్దను అభివృద్ధి పనులు చేపట్టబడినవి.

మక్కామసీద్ ప్రవక్త మసీదుఅయిన అబులీకి విద్యుచ్ఛక్తి సరఫరా కాకుండా విద్యుచ్ఛక్తి జనరేటర్‌ను ఇచ్చారు. కాదర్ యోంబో రోడ్ మరమ్మతు చేయబడుతున్నది. దాన్ని రేపుమాపా కానుచేయబడుతున్నది.

## కాంగ్రెస్ సేవను గమనించి ఓటుచేయండి

కూకట్‌పల్లిలో శ్రీ రంగారెడ్డి గారి విజ్ఞప్తి

కూకట్‌పల్లి, ఫిబ్ర 15

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఎన్నికల ప్రచారం నిమిత్తమై 11 వ తేదీ కూకట్‌పల్లిలో బహిరంగ సభయందు ప్రసంగిస్తూ గత 60 సంవత్సరముల నుండి కాంగ్రెసు దేశమునకు చేయుచున్న సేవను వర్ణించింది మనదేశమునకు స్వాతంత్ర్యమును సాధించినట్టి పవిత్రమైన సంస్థ దేశాభివృద్ధికై సర్వతోముఖ సమాజ స్థాపనకై యీ సంస్థ మొదటి పంచవర్ష ప్రణాళికను అమలుజరిపినది. కాని అందులో మిగిలిన తన పూర్తి చేయుటకు రెండవ ప్రణాళికను చేపట్టినది. అది క్లిష్టమైనదిగా కొనసాగించాలనే కాంగ్రెసును గెల్పించాలంటూ రంగారెడ్డిగారు ఉద్ఘాటించారు.

తర్వాత హరిజన అభ్యర్థి శ్రీ రాజారావుగారు మాట్లాడుతూ దేశమందు హరిజనులు అన్ని విషయములందు ఎంతో వెనుకబడి యున్నారని, ప్రభుత్వమువారి యభివృద్ధికై గృహనిర్మాణములను, విద్యా సౌకర్యములను, మరియు వికాస్యాలయములలోనైన ఉద్యోగములు కొరకు మిటా కొన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తూంది. కావున ఈ విషయమును గమనించి ప్రతిపక్షపు వారి అనూల్యమయినదనుటను కాంగ్రెసు యివ్వగలరని కోరుతూ ప్రసంగము ముగించిరి.

తుదకు హైదరాబాదు పశ్చిమ శాసనసభ్యులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాంచంద్రారెడ్డిగారు కూకట్‌పల్లి యువజన కాంగ్రెసు కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశాభ్యున్నతి యువజనులపైన ఆధారపడి యున్నదంటూ, మరియు పరిపూర్ణ సహకారంతో కాంగ్రెసునెల్పించుటకు జాటావడగలరని ఆశిస్తున్నామంటూ సమావేశమును ముగించిరి.

## యువ కర్షకులు
ప్రపంచమంతా వ్యాపిస్తున్న 4-హెచ్ క్లబ్బులు

వాషింగ్టన్, ఫిబ్ర 15

కర్షక యువతీ యువకులకు విజ్ఞానమూ, వ్యవసాయ రంగంలో విజ్ఞానం ఉత్పత్తి, విపయానురక్తి, గృహ నిర్వహణ, మంచి పౌర లక్షణాలు నేర్పుటానికి అమెరికాలో గల 4-హెచ్ క్లబ్బులను పోలిన కార్యక్రమంగల క్లబ్బులు ఈనాడు ఇంకా 40 దేశాలలో భారీ ఎత్తున నిర్మాణమై పని చేస్తున్నవి.

అమెరికాలో "4-హెచ్"అంటే మేధ (హెడ్), హృదయ మూ (హార్టు), శ్రమ శక్తి (హాండ్సు), ఆరోగ్యము (హెల్తు) అని అర్థము. అధునాతన శాస్త్ర విజ్ఞానంలో వ్యవసాయ, గృహకృత్య కార్యక్రమాలను నేర్చుకొనటానికి మేధ, తరచు ఒకరితో ఒకరు కలిసి మెలిసి పని చేయటం ద్వారా సత్పౌర ధర్మాలతో కూడిన పూర్తిశీల, వ్యక్తిత్వాలను పెంపొందించుకోవటానికి హృదయం, వ్యవసాయంలోను, గృహ కృత్యాలలోనూ, ఉపవృత్తులలో యంత్ర విషయాలలో నైపుణ్యం అలవర్చుకొని కృషి చేయటానికి శ్రమ శక్తి, సౌఖ్య ప్రదమైన జీవితాన్ని గడపటానికి కావలసిన మంచి ఆరోగ్య ప్రదమైన అలవాట్లు నేర్చుకొని ఆరోగ్యం ఈ క్లబ్బు లక్ష్యాలు.

## భావి అనారోగ్యం
పదయాత్రలు ఆపుడన్న డాక్టర్ల సలహాకు వినోబా తిరస్కారం

తంజావూర్, ఫిబ్రవరి 14

ఆచార్య భావేకు కడుపులో బాధ్యి వల్ల నిన్న మొన్న ఆయన సాయంత్రపు ప్రార్థనా సమావేశాలను నిర్వహించలేక పోయారు.

డాక్టర్లు ఆయనను పరిశీలించినపుడు పులో పుట్టకురుపువ్యాధి నిర్ధరించినదనీ పదయాత్రలు మానివేసి పూర్తిగా విశ్రాంతి తీసికొనవలసిందనీ సలహా ఇచ్చారు. కాని డాక్టర్ల సలహాను ఆయన పాటించనే లేదు

ఒక వైద్యాధికారి ఆయన వెంట పదయాత్రలో ఉంటున్నారు.

## ప్రజాస్వామ్యపు సంపూర్ణ ఫలితం
వికేంద్రీకరణ ద్వారానే సాధ్యమని శ్రీ లక్ష్మణం

హైదరాబాద్, ఫిబ్ర 15

జిల్లా సమితి పర్యవసమావేశం, గత ఆదివారం నాడు న్యూసైన్సు కాలేజీలో జరిగినప్పుడు "ప్రజాస్వామ్యంలో సచేతన పౌరస్వత్వం" అనే విషయాన్ని శ్రీ లక్ష్మణుగారు వర్ణిస్తూ-

"ప్రభుత్వ వ్యవస్థలన్నింటిలోనూ ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థ ఉత్తమోత్తరు మైనదనీ దరిద్రులో అనేక వ్యవస్థల వల్ల గుణపాఠాలు పొందిన తర్వాతనే ఈ వ్యవస్థను కూడవలాని స్వీకరించిందనీ అయితే సచేతన పౌరస్వత్వం కొరవడితే ఈ వ్యవస్థ బెదిరింపులు చేస్తూ ఉందనీ పేర్కొన్నారు సచేతనపౌరస్వత్వాన్ని పెంచుటకు ప్రజాస్వామ్య వ్యవస్థయోక్క ఫలితాల్ని సంపూర్ణంగా అనుభవించ గలుగుటకు వికేంద్రీకరణ అవసరమని ఆయన అభిప్రాయం వెల్లడించారు

అయితే పూర్వం కూడా గ్రామపంచాయితీ స్టేట్సు రూపంగా వికేంద్రీకృత ప్రజాస్వామ్యం ఉండేది, కాని అది ఆశయం లేకుండా ఉండేది. అందుకని అది విఫలమయింది. ఇప్పుడు ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థలు ఆశయం కలిగిఉండి కేంద్రీకృతం కావటం వల్ల విఫలమవుతున్నాయి పూర్వపు వికేంద్రీకరణకూ, ప్రస్తుతపు ఆశయాన్నీ జోడిస్తే సంపూర్ణ ప్రజాస్వామిక వ్యవస్థ విస్తృతమవడానికి అవకాశం ఉంది. అని శ్రీ లక్ష్మణం చెప్పి సచేతన పౌరస్వత్వ సాధనకు కార్యక్రమంగా, "సంయుక్త ఎన్నికల పద్ధతులను నిర్మూలించుట ద్వారా, ఓటర్ల సంఘాల నిర్మాణం చేయుట ద్వారా, ప్రజా ప్రతినిధులను నిలదీసి అడుగుట ద్వారా, అంటే ప్రజాస్వామిక ఉత్తేజితద్వారా, ఈ సచేతన పౌరస్వత్వం సాధింప బడుతుందనీ ఈ సచేతన పౌరస్వత్వం సాధింప బడ్డకొద్దీ, సంకుచిత పార్టీ దృక్పథాలు అంతరించి, ఇప్పుడున్న పార్టీలయినవి క్రమక్రమంగా మారుతూ జాతీయ పరిపక్వత్రిజాస్వామ్య వ్యవస్థ విస్తృతమవుతుందనీ, నిర్వహక లోయిగా పార్టీలలో నేడున్న సంకుచితత్వం అంతరించవచ్చునని అన్నారు.

శ్రీ కె మురళీధరరావు నర్చిన తేనీటి విందుతో తర్పణగీతం-

## సామ్యవాద సమాజ స్థాపన
చేయూతనివ్వండని కాంగ్రెస్‌కు శ్రీయర్రమిల్లి ఉపన్యాసం

నిజామాబాద్, ఫిబ్ర 14

